విషయము నెం. 260    రి.క.నెం.6184/92/బి1

విషయము:- నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం - కనపాక అయ్యన్న పేట గృహనిర్మాణం పథకము - నగరాభివృద్ధి సంస్థ ప్రతిపాదనలకు మరియు హడ్కో నుండి ఋణ సహాయము పొందుటకు ఆమోదము - గురించి.

....

అజెండా నోటు:

విజయనగరములోని కనపాక అయ్యన్న పేట గ్రామములో సైట్స్ మరియు సర్వీసెస్ పథకము క్రింద నగరాభివృద్ధి సంస్థ వారు య.70.00 ట్ల భూమిని అధిగ్రహణము చేసిరి. దీనితో పాటు య.20.00 ట్ల ప్రభుత్వ భూమిని నగరాభివృద్ధి సంస్థకు బదలాయింపు కై ప్రతిపాదనలు చేసినారు. అందు య.20.00 ట్ల భూమిని అభివృద్ధి పరచి జన బాహుళ్యమునకు కేటాయించినారు. సైట్స్ మరియు సర్వీసెస్ పథకము క్రింద త్వరితగతిన అభివృద్ధి పరచిన తరువాత నగరాభివృద్ధి సంస్థ వారు య.13.40 ట్ల భూమి పై సుమారు రూ.264.84 లక్షల వ్యయముతో మధ్యతరగతి ఆదాయ గృహనిర్మాణ పథకము ననుసరించి, హడ్కో వారి రూ.191.15 లక్షల ఋణ సహాయముతో 213 గృహములు నిర్మాణమునకు ప్రతిపాదనలు చేసినారు. హడ్కో వారి రీజియనల్ టెక్నికల్ కమిటీ ఈ పథకమునకు సాంకేతికపరమైన ఆమోదము తెలియజేసినది. ఈ మధ్య జరుపబడిన డిమాండు సర్వే ననుసరించి మధ్యతరగతి ఆదాయ గృహ నిర్మాణ పథకమునకు అధికమైన డిమాండు కలదని ఋజువైనది.

అందుచే ప్రజల డిమాండును అధిగమించుటకు గాను య.57.00 ట్ల విస్తీర్ణములో కనపాక అయ్యన్న పేటలో య.35.00 ట్ల విస్తీర్ణములో దుప్పాడలోను సుమారు రూ.617.37 లక్షల వ్యయముతో మరి 847 గృహములు (497 కనపాక అయ్యన్న పేటలోను, మరియు 350 దుప్పాడలోను ఎ.22.00 ట్లు లో) సుమారు రూ.362.88 లక్షల హడ్కో ఋణ సహాయముతో నిర్మించుటకు ప్రతిపాదించడమైనది.

:: 2 ::

ఈ పథకముల యొక్క వివరములు దిగువనీయబడినవి.

| వరుస నెం. | కేటగిరీ | మొత్తము గృహములు. | స్థలము పరిమాణము | స్థలము విస్తీర్ణము. చ.గ. | ప్రతిగృహము ప్లింతుపరియా చ.అ. | ప్రతి గృహము సుమారు ధర రూ. | పథకమునకు అగు ఖర్చు రూ.లక్షలలో |
|---|---|---|---|---|---|---|---|
| **అ. కనపాక అయ్యన్నపేట రెండవదశ - గృహనిర్మాణ పథకము:** | | | | | | | |
| **విస్తీర్ణము - య.15.00.** | | | **మొత్తం గృహముల సంఖ్య: 497** | | | | |
| 1. | ఎల్.ఐ.జి. | 88 | 20' X 40' | 89 | 200 | 50,000/- | 44.00 |
| 2. | ఎమ్.ఐ.జి.-I | 175 | 20' X 40' | 89 | 286 | 86,005/- | 150.50 |
| 3. | ఎమ్.ఐ.జి.-II | 87 | 25' X 50' | 139 | 395 | 1,19,402/- | 103.88 |
| 4. | ఎమ్.ఐ.జి.-III | 87 | 30' X 60' | 200 | 594 | 1,76,962/- | 153.99 |
| 5. | హెచ్.ఐ.జి. | 60 | 45' X 70' | 350 | 1,000 | 2,75,000/- | 165.00 |
| | | 497 | | | | | 617.37 |
| **ఆ. దుప్పాడ గృహ నిర్మాణ పథకము:** | | | | | | | |
| **విస్తీర్ణము - య.22.00** | | | **మొత్తం గృహముల సంఖ్య: 350** | | | | |
| 1. | ఎల్.ఐ.జి. | 70 | 20' X 40' | 89 | 200 | 50,000/- | 35.00 |
| 2. | ఎమ్.ఐ.జి.-I | 140 | 20' X 40' | 89 | 286 | 86,005/- | 120.40 |
| 3. | ఎమ్.ఐ.జి.-II | 70 | 25' X 50' | 139 | 395 | 1,19,402/- | 83.58 |
| 4. | ఎమ్.ఐ.జి.-III | 70 | 30' X 60' | 200 | 594 | 1,76,962/- | 123.90 |
| | | 350 | | | | | 362.88 |

(అ + ఆ) రూ.617.37 + రూ.362.88 = రూ.980.25 లక్షలు.

---

విజయనగరములోని కనపాకఅయ్యన్నపేట మరియు దుప్పాడలలో ప్రతిపాదించబడిన గృహనిర్మాణపథకములు ఆమోదమునకై నగరాభివృద్ధి సంస్థ బోర్డు ముందుంచబడినవి.

రి.క.నెం. 1859/92జి1.

విషయము :- అనకాపల్లి, గవరపాలెం వార్డులోని సర్వే నెం.లు 57/భా మరియు 65 భాగం యొక్క లేఔట ఆమోదం కొరకు.

ఏజెండా నోటు :

1. ధరఖాస్తుదారుని పేరు, విలాసం : శ్రీ పి.భోగలింగం, అనకాపల్లి

2. సర్వే నెం., గ్రామము. : 57/భా మరియు 65/భా అనకాపల్లి

3. కావలసిన వివరములు సమర్పించిరా? : సమర్పించిరి.

4. డవలప్‌మెంటు చార్జీలు చెల్లించిరా? : పార్టీ డెవలప్‌మెంటు ఛార్జీలు చెల్లించవలెను.

5. మాష్టరుప్లాను ప్రకారం భూ ఉపయోగం : నివాసయోగ్యం.

6. ప్రవేశ రహదారి దాని వెడల్పు : 40 అడుగుల రహదారి.

7. సదరు స్థలము ఉపపట్టణ పరిధిలో యున్నదా? ఉన్నచో పేరు. : లేదు.

8. సదరు భూమి పట్టణ భూ పరిమితికి చెంది యున్నదా? : లేదు.

9. పట్టణ భూ పరిమితి మరియు వ్యవసాయ భూమి పరిమితి ధృవ పత్రం సమర్పించితిరా? : సమర్పించిరి.

10. భూ అధిగ్రహణం : వర్తించదు.

11. భూ ఉపయోగములు. :

మొత్తం లేఔట్ స్థలం. : ఎ.1-40

| క్రమ సంఖ్య | భూ ఉపయోగము. | విస్తీర్ణం ఎ.నెం. | శాతం | రూలు ప్రకారం. | ప్లాటు కొలతలు. | | మొత్తం ప్లాట్లు |
|---|---|---|---|---|---|---|---|
| 1. | ప్లాట్ల స్థలం | 0-55 | 40 | | 35' | 70' | 13 |
| | | | | | మరియు | | |
| 2. | రోడ్ల స్థలము | 0-85 | 60 | | 30' | 50' | |
| | మొత్తం : | 1-40 | 100-00 | | | | |

:: 2 ::

13. లేఅవుట్ అందిన తేదీ. : 11-09-1992.

శ్రీ పి.భోగలింగం గారి యొక్క లేఅవుట్ యిది వరలో నగరాభివృద్ధి సంస్థ తీర్మానం నెం.552,
తే/24-01-1989దిన అనుమతి పొందబడి యల్.పి.నెం.37/90 ద్వారా విడుదల చేయడమైనది. సదరు
లేఅవుట్‌లో 200 అడుగుల లేఅవుట్‌లో లింకు రోడ్డులో జోనల్ డెవలప్‌మెంటు ప్లాను ప్రకారం ప్రతిపాదించ-
బడినది. శ్రీ పి.భోగలింగంగారు దస్తా. వెజుమై అండర్ టేకింగును తన లేఅవుట్‌లో తే/ ఎ.1-15 సెంట్లు
భూమిని 200 అడుగుల లింకు రోడ్డు ఏర్పాటుకుగాను ఉచితముగా అంద జేయుగలనని వ్రాసి యున్నారు.
సదరు ప్రతిపాదన అనగా 200 అడుగుల లింకు రోడ్డు నిర్మాణము వదలివేయుడమైనది. మరియు నగరాభి
వృద్ధి సంస్థ తీర్మానము నెం.163,తే/21-07-1992 దిన సదరు లింకు రోడ్డును 100 అడుగుల రోడ్డుగా
మార్చుటకుగాను నిర్ణయించడమైనది. యిందు మూలముగా భూ అధిగ్రహణ ప్రతిపాదనను సదరు రోడ్డు
కొరకై వదిలివేయుడమైనది. లేఅవుట్ యజమాని ఎ.1-40 సెంట్లు భూమిని 200 అడుగుల లింకు రోడ్డులో కలు
ఉన్న భూమిని మరియు శంకరా సినిమా థియేటరుకు దక్షిణ దిశలో వున్న 25 సెంట్లు భూమి కలిపి లేఅవుట్
అనుమతికై దాఖలు చేసి యున్నారు.

డెవలప్‌మెంటు ఛార్జీలు రూ.5,666-00లు మరియు అడ్వర్టైజ్‌మెంటు ఛార్జీలు
రూ.2,760/-లు లేఅవుట్ యజమాని నగరాభివృద్ధి సంస్థకి చెల్లించాలని కోరుతూ లేఅవుట్‌ను
తయారుచేసి నగరాభివృద్ధి సంస్థ బోర్డు నందు ఆమోదం కొరకై ఉంచడమైనది.

SUBJECT NO.261 APPROVED.

విషయము నెం. 262 :

రి.క.నెం.1719/92-జి5,

విషయము :- నగరాభివృద్ధి సంస్థ, విశాఖపట్నం - శ్రీ జె.వి.కె.దుర్గా ప్రసాద్‌రావు - సర్వే నెం.75/6 మరియు 75/7 విజయనగరం రెండవ బిట్ - వి.టి. అగ్రహారం గ్రామం - భూ ఉపయోగ మార్పు - నివాస స్థలం నుండి చిన్నతరహా పరిశ్రమల ఉపయోగార్థం - అనుమతి కోరడమైనది.

---

ఎజెండా నోటు :

శ్రీ జె.వి.కె.దుర్గా ప్రసాదరావు, విజయనగరం వాస్తవ్యులు, సర్వే నెం.75/6 మరియు 75/7 విజయనగరం రెండవ బిట్, వి.టి.అగ్రహారం గ్రామములో యున్న తన భూముల స్థల ఉపయోగార్థం అనగా నివాసయోగ్యం నుండి చిన్న తరహా పరిశ్రమల కొరకు అనుమతిని కోరియున్నారు.

మునిసిపల్ కమీషనరు, విజయనగరం వారు వారియొక్క లేఖ ఎల.డిస.నెం.7583/92 జి1, తే/02-09-1992దిన పైన తెలిపిన ప్రతిపాదనలును సిఫారసు చేస్తూ, 25 హెచ్.పి. సా మిల్లు ~~[illegible]~~ను పెట్టుటకు అనుమతి మంజూరు కొరకు పంపియున్నారు.

ఈ దిగువ సూచించిన విషయములు నగరాభివృద్ధి సంస్థ బోర్డు ముందు పరిశీలన నిమిత్తం కోరడమైనది.

1. పైన తెలిపిన ప్రతిపాదన అనగా 25 హెచ్.పి. సా మిల్లు యొక్క స్థలం విశాఖపట్నం కోరుకొండ రోడ్డు జంక్షనుకు తూర్పు దిశన, వ్యవసాయ భూములు దక్షిణ దిశన చెరువు, శ్మశాన వాటిక పశ్చిమ దిశన మరియు పెద్ద చెరువు ఉత్తర దిశన గలదు.
2. ఈ స్థలమునకు అనుకొని ఏటి నివాస గృహములు లేవు.
3. ఉత్తర దిశన అనగా జట్ మిల్లు కాంపౌండు అనగా ఈ ప్రతిపాదిత భూములకు దూరముగా నున్నవి.
4. దీనికి దగ్గరలో జూట్ మిల్లులు గలవు.
5. యిది ఎస్.ఎస్.ఐ. యూనిట్ కావున ఏటి వాతావరణ కాలుష్యము లేదు.

పైన చెప్పిన కారణములు దృష్ట్యా, మరియు 25 హెచ్.పి. సా మిల్లు స్థాపనకు అనుమతిని, మరియు స్థల మార్పు అనగా నివాస యోగ్యము నుండి చిన్న తరహా పరిశ్రమల ఉపయోగార్థము పైన తెలిపిన సర్వే భూములలో సంబంధిత ప్రతిపాదనలు నగరాభివృద్ధి సంస్థ అనుమతి కొరకు మరియు ప్రభుత్వం వారి సిఫారసు నిమిత్తం కోరడమైనది.

SUBJECT NO.262 APPROVED.

D. S—